ఉత్తరాదిని వణికిస్తున్న వర్షాల తీవ్రత ఈ చిత్రాన్ని చూస్తే అర్థమవుతుంది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో బుధవారం నాటి దృశ్యం.

నెల్లూరులో పాక్షికంగా కనిపించిన సూర్యగ్రహణం

నెల్లూరు, జులై 22 (ఎపిఇ ఎంఎస్) ః నెల్లూరులో సూర్యగ్రహణం పాక్షికంగా కనిపించింది. ఆలయాల్లో సూర్యగ్రహణం తర్వాత శుద్ధికార్యక్రమాన్ని చేపట్టారు. నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్‌లో ప్రముఖ వేద పండితులు మాచవోలు రాజశేఖర శాస్త్రి ఆధ్వర్యంలో గ్రహణ శాంతి హోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు హోమఫలంగా కాటుక రూపంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా గ్రహణంపై ప్రజల్లో నెలకొన్న అవగాహనను తొలగించేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. నగరంలోని వీఆర్‌సి సెంటర్, కనకమహల్ సెంటర్, ఎసి స్టేడియం, చిల్డ్రన్ పార్క్ తదితర ప్రాంతాల్లో సోలార్ ఫిల్టర్‌లు, టెలిస్కోపులు ఏర్పాటు చేసి గ్రహణ వీక్షణానికి అవకాశం కల్పించారు. కనకమహల్ సెంటర్‌లో జరిగిన సామూహిక సహపంక్తి భోజన కార్యక్రమానికి ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం హాజరయ్యారు. గ్రహణ సమయంలో ఆహారం భుజిస్తే విషతుల్యమవుతుందని జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. కాగా గ్రహణ సమయంలో సముద్రం అల్లకల్లోలం అవుతుందని గత మూడు రోజులుగా ప్రచారం జరిగిన నేపథ్యంలో జిల్లాలో ని తీర ప్రాంతాలకు చెందిన వైపాడు, తుమ్మలపెంట, గంగపట్నం, నేల టూరు గ్రామాల్లో మత్స్యకారులు గత రాత్రి గ్రామాలు వదిలి వెళ్ళిపోగా ఇప్పుడిప్పుడే తిరిగి వచ్చి చేపల వేటలో పాల్గొంటున్నారు. గ్రహణాన్ని పురస్కరించుకుని గత సాయంత్రం నుంచి మూసివేసిన నూళ్ళారుపేట లోని చెంగాల పరమేశ్వరీ అమ్మవారి దేవాలయం, రాపూరులోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, నెల్లూరులోని రంగనాథ స్వామి దేవాలయం, ఇతర జిల్లాలోని అనేక ఆలయాలు ఉదయం 9 గంటల తర్వాత పునఃప్రారంభం అయ్యాయి. ఆలయ శుద్ధి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.

హాస్టళ్ళల్లో మౌలిక వసతులు కోరుతూ ఎస్ఎఫ్ఐ ధర్నా

నెల్లూరు, జులై 22 (ఎపిఇ ఎంఎస్) ః హాస్టళ్లలో మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నాడు వందలాది మంది విద్యార్థులు జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాదర్శి నారాయణ స్వామి మాట్లాడుతూ హాస్టళ్ళలో మౌలిక సదుపాయలు లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రత్యేకించి బాలికల హాస్టళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం, ప్రహరీగోడలు లేకపోవడం వల్ల అభద్రతాభావంతో గడుపుతున్నారని, పలువురు ఆకతాయిలు రాత్రివేళల్లో హాస్టళ్ళలోకి ప్రవేశించిన సంఘటనలు కూడా ఉన్నాయని అన్నారు. రెండు రోజుల క్రితం నాయుడిపేట హాస్టల్లో చెడిపోయిన సాంబారు విద్యార్థులకు వడ్డించడం వలన 40మంది అస్వస్థతకు గురయ్యారని సంబంధిత వార్డెన్‌మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇప్పటికైనా కల్పించుకుని హాస్టళ్ళల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నగర ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందుల నివారణకు కృషి: ఎమ్మెల్యే రౌతు

రాజమండ్రి, జులై 22 (ఎపిఇ ఎంఎస్) ః నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రాజమండ్రి శాసన సభ్యులు రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ కమిషనర్ కె.మానిక్యరాజ్‌తో కలిసి ట్రాఫిక్ రద్దీగా ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. కోటిపల్లి బస్‌స్టాండ్ వద్ద కోవ్వూరు నుండి వచ్చే వాహనాలు, రైల్వే స్టేషన్ వైపు నుండి వచ్చే వాహనాలు ఒకే చోట చేరటం వలన అక్కడ ట్రాఫిక్ అంతరాయంగా ఉందని, అక్కడ రోడ్డు కార్నర్‌ను వెడల్పు చేయవలసి ఉందని శాసన సభ్యులు కమిషనర్‌కు వివరించారు. రోడ్డు వెడల్పు విషయమై ప్రణాళిక సిద్ధం చేయమని కమీషనర్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఎందుకు వేయడం లేదని, చాలా చోట్ల లైట్లు వెలగడం లేదని కమీషనర్ ట్రాఫిక్ సిఐ సత్యనందాన్ని ప్రశ్నించగా సిగ్నల్స్ వున్న చోట్ల వాటి నిర్వహణ మున్సిపాలిటీ చేయాలని తెలిపారు. రాజమండ్రి నగరంలో చాలా చోట్ల సిగ్నల్ లైట్లు అవసరం ఉందని అటువంటి చోట్ల గుర్తించి తమ దృష్టికి తీసుకువస్తానని అన్నారు. అవసరమైన చోట్ల సిగ్నల్స్ వేయుటకు, నిర్వహించుటకు ఎటువంటి ఇబ్బంది వుందని ప్రజల కొంకు ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉన్నామని కమిషనర్ తెలిపారు. కోటిపల్లి బస్ స్టాండ్ వద్ద మరుగుదొడ్లు నిర్మిస్తామని కమిషనర్ తెలిపారు. తరువాత గౌతమి ఘాట్ స్నానాల రేవును వీరివురూ పరిశీలించారు. గౌతమి ఘాట్ స్నానాల రేవును, రోడ్డును వెడల్పు చేసి మరింత అభివృద్ధి వరచవలసి వుందని కమీషనర్‌కు సూచించారు. రోడ్డుకు ఇరువైపుల నాటుతున్న మొక్కల పరిరక్షణకు 153 ట్రీగార్డులు కావలసి వుందని కాంట్రక్టరు తోట సుబ్బారావు కమీషనర్ ను కోరగా, వెంటనే ట్రీ గార్డులను సరఫరా చేస్తామని, ఈ ప్రాంతంను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దమని ఆయనతో అన్నారు.

పుష్కర ఘాట్ వద్ద నున్న పాత రైల్వే బ్రిడ్జి ఆధు నీకరించి పర్యాటక ప్రాంతంగా తీర్చి దిద్దడానికి సుమారు 20 కోట్ల రూపాయలను రాజమండ్రి పార్లమెంటు సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి వరచడానికి నిధులు మంజూరుకు ప్రయత్ని స్తున్నారని రౌతు సూర్యప్రకాశ్‌రావు తెలిపారు. అనంతరం డీలక్స్ సెంటర్, తాడికోట సెంటర్, శీలం నూకరాజు కంపెనీ, నందం గనిరాజు జంక్షన్ ప్రాంతాలను శానన సభ్యులు, కమిషనర్ పర్యటించారు.

బాధ్యతలు స్వీకరించిన మురళి

అనంతపురం, జులై 22 (నేటినిజం ప్రతినిధి)ః జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టరుగా ఎన్.మురళి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి పీడీ గోపాల్‌ను కడప జిల్లాకు బదిలీ చేయడంతో చిత్తూరులో పీడీగా ఉన్న ఎస్.మురళి అనంతపురానికి బదిలీపై వచ్చారు. మురళి కడప జిల్లా చెన్నూరు గ్రామంలో జన్మించారు. 1984లో డిప్యూటీ గణాంక అధికారిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు. 1985 నుంచి 1989 వరకు అనంతపురంలో గణాంక అధికారిగా విధులు నిర్వర్తించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ఉత్తీర్ణులై 1989 నుంచి 1992 వరకు ప్రణాళికా శాఖ సహాయ సంచాలకులుగా పని చేశారు. అనంతరం డీఆర్‌డీఏ ఏపీడీగా, డ్వామాలో వివిధ హోదాల్లో పని చేశారు. అనంతపురం జిల్లా ముఖ్య గణాంక అధికారిగా పని చేస్తూ బదిలీపై చిత్తూరుకు వెళ్ళారు. డీఆర్‌డీఏ పీడీగా కొంత కాలం విధులు నిర్వర్తించారు. 2005 అక్టోబర్‌లో చిత్తూరు డ్వామా పీడీ బాధ్యతలు స్వీకరించారు. అక్కడి నుంచి జిల్లా డ్వామా పీడీగా వచ్చారు.

భారత్ పర్యటనలో భాగంగా నేపాల్ రక్షణ మంత్రి బింద్యా దేవీ భండారీ మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి ఎ.కె.ఆంటోనీతో భేటీ అయిన దృశ్యం.

వర్షపాతంపై పరిశోధనకు ఇస్రో అనుమతి

అనంతపురం, జులై 22 (నేటినిజం ప్రతినిధి)ః భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఉత్తర్వుల మేరకు ఎస్కేయూలోని భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాయల సీమలోని మూడు జిల్లాల్లో పరిశోధనలు సాగించనున్నారు. ఇందుకు సంబంధించి పరిశోధనలకు అవసరమయ్యే రూ.50 లక్షలు మంజూరు చేసింది. అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో వర్షపాతం తగ్గిపోవడానికి కారణాలను అన్వేషిస్తారు. అదే విధంగా వాతావరణం సమతుల్యతపై ఆయా గ్రామాల్లో అవగాహన కల్పిస్తారు. అనంతపురం జిల్లాలో వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల వల్ల ఏయేడు కాయేడు సగటు వర్షపాతం తగ్గిపోతోంది. ఇలాంటి వాటిపై పరిశోధనలు చేయడానికి ముఖ్య శాస్త్రవేత్తగా ప్రొఫెసర్ ఆర్.రామకృష్ణారెడ్డి నియమించారు.

అభయహస్తం పథకంలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మహిళలకు ఎమ్మెల్యే పిలుపు

రాజమండ్రి, జులై 22 (ఎపిఇఎంఎస్) ః అభయహస్తం పథకంలో చేరి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాజమండ్రి సిటీ శాసన సభ్యులు రౌతు సూర్య ప్రకాశరావు మహిళలకు పిలుపునిచ్చారు. బుధవారం నాడు కృతజ్ఞత పర్యటనలో భాగంగా 47వ వార్డులో పర్యటించి ఆయన ప్రజానమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో వార్డు కార్పొరేటర్ చోడి శెట్టి వీరరాఘవ బాబు ఇంటివద్ద నుండి ఇందిరా సత్యానగర్, అంబేద్కర్ నగర్, శేషగిరి నగర్ నుండి సిద్ధార్థనగర్ మీదుగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి నగరంలో మహిళలు మహిళాసాధికారత సాధించారని అదే విధంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళలు రోజుకు 1 రూపాయి పొదుపు చేసి మరొక రూపాయి రాష్ట్ర ప్రభుత్వం చేర్చడంతో అభయహస్తం పథకం ద్వారా మహిళలు పింఛన్ సౌకర్యం, జీవిత భీమా సౌకర్యం అదే విధంగా పిల్లలకు స్కాలర్ షిప్స్ పొందాలని సూచించారు. ఇప్పటికే నగరంలో 3,500 మంది చేరారని ఈ పథకాన్ని మహిళలందరూ అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను అవగాహన చేసుకోవాలని రాజమండ్రిలో ఇప్పటికే 18 వేల మంది లబ్ధిదారులకు వితంతు, వృద్ధాప్య, వికలాంగులకు పింఛన్లు ఇవ్వడం జరుగుతుందని ఆగస్టు నెల నుండి రేషన్ కార్డుల సర్వే నిర్వహిస్తామని ఆ సర్వేలో కొత్త దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన సూచించారు. ఆరోగ్యశ్రీ పావలా వడ్డీ రుణాలు వంటి వథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వార్డులో స్థానిక సమస్యలపై ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సి.వీరరాఘవబాబు, కార్పొరేటర్లు మానే దొరబాబు, యం.శ్యామలరావు, వాకచర్ల కృష్ణ, రాయుడు రాజవల్లి, బళ్ల సత్యవతి, భీమవరపు వెంకటేశ్వరరావు, ఎ.వి.రమణ, పిల్లితాతారావు, అల్లుబాబి, నండూరి రమణ, టిపివో ప్రియంవద, ఎం.వీరరాఘవబాబు, టి.వెంకటలక్ష్మి, గాంధీ, శాస్త్రి, కుసుమ రాజబాబు, ఎన్.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

భారత్ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా మంత్రి చారిస్ ఎవెన్స్ కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శశి థాండూర్‌తో మంగళవారం న్యూఢిల్లీలో భేటీ అయిన దృశ్యం.

నేటి నుంచి భాజపా సభ్యత్వ నమోదు

అనంతపురం, జులై 22 (నేటినిజం ప్రతినిధి)ః భారతీయ జనతాపార్టీ జిల్లాలో నూతన సభ్యత్వ నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో జిల్లా పార్టీ తరపున సభ్యత్వ ప్రముఖ్‌గా జిల్లా పార్టీ ప్రధానకార్యదర్శి లలిత్‌కుమార్ నియమితులయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ఎం.ఎన్. పార్థ సారధి ఈ విషయాలపై మాట్లాడుతూ ఈనెల 23 నుంచి ఆగస్టు 3 వరకు సాధారణ సభ్యత్వ నమోదు చేపడతామన్నారు. అలాగే ఆగస్టు 4 నుంచి 15 వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు చేస్తామన్నారు. రాష్ట్ర పార్టీ తరపున జిల్లా సభ్యత్వ ప్రముఖగా రాష్ట్ర నాయకులు బద్దంబాల్‌రెడ్డి వ్యవహరిస్తారు. జిల్లాలో 14 నియోజకవర్గాలకు సంబంధించి ఇన్‌ఛార్జిలను ఆయన ప్రకటించారు.

రాజకీయ కుట్రతో టి.వి.ఆర్‌పై అక్రమ కేసులు

అశోక్ గజపతిరాజు విమర్శ

రాజమండ్రి, జూలై22 (ఎపిఇ ఎంఎస్)ః రాజకీయ కుట్రలో భాగంగానే కొవ్వూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే టి.వి.రామారావుపై అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేశారని శాసనసభలో టిడిపి ఉప నాయకుడు అశోక్ గజపతిరాజు ఆరోపించారు. బుధవారం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఎమ్మెల్యే టి.వి.రామారావును పరామర్శించిన అనంతరం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం సంవత్సరంలోగా కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్దలే ఆయన్ను పీఠం నుంచి దింపివేసే పరిస్థితి ఉందని, దీన్ని ఎదుర్కొడానికే ముఖ్యమంత్రి ఇతర పార్టీల ఎమ్మెల్యేలపై ప్రలోభాలు విసురుతున్నారని అన్నారు. రెండవసారి ముఖ్యమంత్రి అయిన వైఎస్, జెరూసలెం వెళ్లి అక్కడ అవినీతి, రాగద్వేషాలు వండి తెచారని, అయితే ఆయన మనస్తత్వంలో ఏమాత్రం మార్పు రాలేదని అన్నారు. రాష్ట్ర ప్రజలు అధిక ధరలతోను, నిరుద్యోగంతోను ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, దీనిపై అసెంబ్లీలో ఎక్కడ ప్రస్తావిస్తామేమోనన్న భయంతో టి.వి.రామారావుపై అక్రమ కేసు బనాయించి శాసనసభలో ప్రతిపక్షంతో గొడవలు పెట్టుకునేందుకు పథకం సిద్ధం చేశారని విమర్శించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా చేసే కాంగ్రెస్ కుట్రను టిడిపి దీటుగా ఎదుర్కొంటుందని ఆయన స్పష్టం చేశారు. రామారావుపై పెట్టిన అక్రమ కేసులను తక్షణం ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, జిల్లా ఎమ్మెల్యేలు జోగేశ్వరావు, చందన రమేష్, పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం ఎమ్మెల్యే సుశీల తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుల నియామకంపై నిఘా వర్గాల ఆరా

అనంతపురం, జులై 22 (ఎపిఇ ఎంఎస్)ఃగత మూడు నెలల క్రితం అనంతపురం జిల్లాలో జరిగిన హోంగార్డుల నియామకంలో అవకత వకలు జరిగాయంటూ ముఖ్యమంత్రి, హోంమంత్రి, పోలీసు ఉన్నతస్థాయి అధికారులకు కొందరు ఫిర్యాదులు చేయడంతో నిఘా వర్గాలు విచారణ సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ఓ జిల్లాకు చెందిన నిఘా వర్గాలు బృందాలుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజులుగా హోంగార్డుల నియామకంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. జిల్లాలో వందకు పైగా అప్పట్లో హోంగార్డుల పోస్టులు నియామకం కాగా సిఫార్సుల మేరకు నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేశారని పలువురు ఈ మేరకు ఫిర్యాదులు చేయగా ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొన్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇందులో భాగంగా ఇతర జిల్లాకు చెందిన నిఘా వర్గాలను విచారణ కోసం ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు హోంగార్డులుగా నియమితులైన కొందరితో ఇప్పటికే విచారణ సాగిస్తూ వారి శారీరక, మానసిక, విద్యార్హతలపై ఆరా తీస్తోంది.

మంత్రి సమక్షంలోనే విలేఖరులపై దాడి

విజయవాడ, జులై 22 (ఎపిఇ ఎంఎస్) ః మంత్రి సమక్షంలోనే విలేకరులపై దాడి జరిగింది. మంత్రి కూడా మీడియాపై నోరు పారేసుకున్నారు. పెనమలూరులో బుధవారం ఈ సంఘటన జరిగింది. పశుసంవర్థక శాఖమంత్రి కె.పార్థసారధి ఈ గొడవకు కేంద్రబిందువయ్యాడు. గంగూరులో కాల్వ గట్టును ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించడంలో అధికార యంత్రాంగం విఫలమైందంటూ అనేక పత్రికా కథనాలు వెలువడిన నేపథ్యంలో మంత్రి అసహనానికి గురయ్యాడు. అక్రమణదారులంతా కాంగ్రెస్ కార్యకర్తలే అని కూడా కొన్ని పత్రికలు వ్రాసాయి. ఈ నేపథ్యంలో బుధవారం పెనమలూరులోని తన కార్యాలయంలో మంత్రి విలేకరుల సమావేశం ఏర్పాచేశారు. ఆయన ఆ కథనాలకు వివరణ ఇవ్వడానికి బదులు విలేకరులను దూషించడం మొదలెట్టారు. దీంతో కాంగ్రెస్ కార్య కర్తలు కూడా రెచ్చిపోయి వీరంగం ఆడారు. మంత్రికి వ్యతిరేకంగా వార్తలు వ్రాసిన రెండు పత్రికల విలేకరులపై వారు దాడికి దిగారు. అయితే ఇతర పాత్రికేయులు వారిని కాపాడి బయటకు తీసుకువచ్చారు. అనంతరం ఈ సంఘటనపై పెనమలూరు పోలీసులకు బాధిత జర్నలిస్టులు ఫిర్యాదు చేయగా వారు తేలికగా తీసుకున్నారు. విచారణ నిమిత్తం పెనమలూరు పోలీసులు మంత్రి కార్యాలయానికి వెళ్ళేసరికి అక్కడ ఎవరూ లేరు. విచారించి తగు చర్యలు తీసుకుంటామని పెనమలూరు ఎస్ఐ తెలిపారు. కాగా మంత్రి వైఖరిని నిరసిస్తూ ఆయన మీడియాకు బహిరంగ క్షమాపణ చెప్పేవరకు పార్థసారధి కార్యక్రమాలన్నీ బహిష్కరించాలని విజయవాడ ప్రెస్‌క్లబ్ నిర్ణయించింది.

కక్ష సాధిస్తే బాబు, బాలయ్య జైల్లో ఉండాలి: దానం

హైదరాబాద్, జులై 22 (ఎపిఇ ఎంఎస్): కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలు చేపట్టే ఆలోచన ఉంటే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, నిసీ నటుడు, చంద్రబాబు నాయుడు వియ్యంకుడు బాలకృష్ణ జైల్లో ఉండాలని దానం నాగేందర్ తీవ్రంగా విమర్శించారు.

కొవ్వూరు టీడీపీ ఎమ్మెల్యే టి.వి.రామారావుపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపడుతుందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు సమాధానంగా దానం పై విధంగా నమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలకృష్ణ ఇంట్లో జరిగిన కాల్పులను, ఎన్నికల సమయంలో నగదు బదిలీ పథకం పేరుతో ఇచ్చిన బోగస్ ఏటీఎం కార్డుల వ్యవహారాలను దానం గుర్తు చేశారు.